
రంజాన్ వేళలు
ఇఫ్తార్ - ఆదివారం
సాయంత్రం - 6.28
సహర్ - సోమవారం
ఉదయం - 5.11


నీటి సరఫరాపై వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

'భగీరథ' నీటి సరఫరాపై ఆరా

తాండూరురూరల్, మార్చి 1, (ఆంధ్రజ్యోతి): మిషన్ భగీరథ నీరు లక్ష్యానికి అనుగుణంగా సరఫరా అవుతుందా, లేదా అని మిషన్ భగీరథ విజిలెన్స్, క్వాలిటీ కంట్రోల్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. శనివారం తాండూరు మండలం జినుగుర్తి మిషన్ భగీరథ పంపింగ్ వద్ద సమగ్ర వివరాలు సేకరించారు. అనంతరం జినుగుర్తి పంచాయతీ వద్ద పంచాయతీ కార్యదర్శి రాములుతో కలిసి గ్రామానికి ఎంత నీరు సరఫరా అవుతుంది, ఫ్లోరినేషన్ ఏ విధంగా ఉంది, బ్లీచింగ్ పౌడర్ వాడుతున్నారా, ట్యాంకు శుభ్రం చేస్తున్నారా, ప్రజలు భగీరథ నీటిని వాడుతున్నారా, లేదా అనే అంశాలపై వివరాలు సేకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వప్రసాద్, మిషన్ భగీరథ ఏఈ ప్రతిభ, క్వాలిటీ కంట్రోల్ ఏఈ విక్రం, ఏపీవో నరోత్తంరెడ్డి ఉన్నారు.

'సదరం' కోసం రిజిస్ట్రేషన్ **చేసుకోవాలి**
సెర్ప్ సీఈవో దివ్యదేవరాజన్ 7



వందశాతం పన్నుల వసూలే లక్ష్యం 7
వికారాబాద్ డీపీవో జయసుధ



రూ. 880 కోట్లు

డీసీసీబీలో పేరుకుపోయిన బకాయిలు

- 57 సొసైటీల్లో నిలిచిన రుణాల రికవరీ
- వసూళ్లపై అధికారుల దృష్టి
- బకాయిదారులకు నోటీసులు
- అవసరమైతే చట్టపరమైన చర్యలు



జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ)లో రుణాల రికవరీ నిలిచిపోయింది. కొండలా పేరుకుపోయిన బకాయిల వసూళ్లపై జిల్లా సహకార బ్యాంకు అధికారులు దృష్టి సారించారు. ఆర్థిక సంవత్సరం ముగిసే సమయం ఆసన్నమవుతున్న నేపథ్యంలో బకాయిల వసూళ్లకు యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది. వాయిదా మీరి బకాయి కలిగిన వారికి నిబంధనల మేరకు నోటీసులు జారీ చేస్తున్నారు. కొందరు స్పందించి పెండింగ్ రుణాలను చెల్లిస్తున్నారు. మిగతావారిపై అధికారులు చట్టపరమైన చర్యలకు సిద్ధమవుతున్నారు.

వికారాబాద్/మేడ్చల్ ప్రతినిధి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల్లో అడ్డగోలుగా ఇచ్చిన దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాల రికవరీకి అధికారులు నానా తంటాలు పడుతున్నారు. ఈ నెలాఖరు వరకు రుణాలను రికవరీ చేయాలని లక్ష్యంగా నిర్దేశించడంతో సిబ్బంది దూకుడుగా వ్యవహరిస్తుంది. ఇప్పుడు లేవు.. రేపు రండి.. వారం తర్వాత కడతామని రుణాలు తీసుకున్న లబ్ధిదారులు రేపు మాపు అంటూ సిబ్బందిని తిప్పించుకుంటున్నారు. పాత బకాయిలు వసూలు కావడం లేదు. కొందరు నిబంధనలను అతిక్రమించి వ్యవహరించడం వివాదాస్పదంగా మారుతుంది. డీసీసీబీ పరిధిలో 57 సొసైటీలలో 3,600 మంది రైతుల నుంచి

మిగతా 7వ పేజీలో...



నేటి నుంచి రంజాన్

ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం ప్రారంభమైంది. శనివారం నెలవంక దర్శనంతో రాత్రి ఇషా నమాజ్ తర్వాత ప్రత్యేక ప్రార్థనలు(తరావీ) చేశారు. ఆదివారం నుంచి నెల రోజుల పాటు ఉపవాస దీక్ష(రోజా) పాటించనున్నారు. రంజాన్ సందర్భంగా జిల్లాలోని మసీదులను విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. కర్జూరాలు, ఇతర పండ్లు విక్రయించే దుకాణాలు వెలిశాయి. హలీం తయారీ ప్రారంభమైంది.
- మేడ్చల్/వికారాబాద్ నెట్‌వర్క్


మాట్లాడుతున్న కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి

ఆలయాభివృద్ధికి సహకరించాలి

కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి

కొడంగల్, మార్చి 1(ఆంధ్రజ్యోతి): కొడంగల్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ తదితరులు కోరారు. స్థానిక పురాతన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా ఇళ్లు కోల్పోతున్న వారితో శనివారం టీటీడీ కల్యాణ మండపంలో అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి విడతగా చేపట్టే అభిప్రాయ సేకరణలో అందిన ఫిర్యాదులను పరిశీలించి అందుకనుగుణంగా న్యాయం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజల ఆమోదంతోనే పనులు చేపడతామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బల్‌రాంనాయక్, మాజీ వైస్ చైర్‌పర్సన్ ఉషారాణి, మాజీ కౌన్సిలర్లు శంకర్‌నాయక్, మధుయాదవ్, ఆలయ ఈవో రాజేందర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు ఉన్నారు.


గోవులంటే ప్రాణం

ఇంట్లోనే ఆవులకు ఆవాసం

Sunday Special

- వాటికి నిత్యం సేవ చేయడంలోనే ఆనందం
- ఒక్కోటి రైతులకు దానం ఇవ్వడం ఆయన నైజం
- మాజీ ఎమ్మెల్యే బక్కని పశుపోషణ తీరుపై ప్రత్యేకం

గోవులంటే ఆయనకు ప్రాణం. రోజూ కొన్ని గంటల పాటు వాటికి సేవ చేయడమే ఆయనకు ఆనందం. ఇంట్లోనే ఆవులకు ఆవాసాన్ని ఏర్పాటు చేసి వాటి సేవలో తరిస్తున్నాడు. పశు పోషణ పర్యావరణ సమతుల్యాన్ని కాపాడుతుందని గట్టిగా నమ్ముతున్న వ్యక్తుల్లో ఆయన ఒకరు. ఎన్ని హోదాలున్నా.. ఏ స్థాయికి ఎదిగినా.. పశు పోషణను వదలకపోవడం గమనార్హం. ఆయన ఎవరో కాదు మాజీ శాసన సభ్యుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు. ఆయన పశు పోషణ విధానంపై ప్రత్యేక కథనం.


7
ఆవులతో బక్కని నర్సింహులు


కృత్రిమ మేధ పాఠాలను విద్యార్థులతో కలిసి వింటున్న డీఈవో రేణుకాదేవి (ఫైల్)

బడిలో ఏఐ పాఠాలు

- కృత్రిమ మేధను అందిపుచ్చుకుంటున్న విద్యా శాఖ
- విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించడమే లక్ష్యం
- పైలెట్ ప్రాజెక్ట్ కింద జిల్లాలో ఆరు పాఠశాలలు ఎంపిక
- ముందు తెలుగులో కొనసాగుతున్న విద్యా బోధన

వికారాబాద్, మార్చి 1(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): చదువులో వెనకబడిన విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో కృత్రిమ మేధ(ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ - ఏఐ) సాయంతో పాఠాలు బోధిస్తున్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో 30 ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేయగా వికారాబాద్ జిల్లాలో ఆరు మండలాల్లోని ఆరు పాఠశాలల్లో ప్రారంభించారు. ముందుగా 3, 4, 5 తరగతుల విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం. ఏఐ ద్వారా విద్యార్థులను ఆకట్టుకునేలా తెలుగు, గణిత పాఠ్యాంశాలను రూపొందించారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బెంగళూరుకు చెందిన ఏక్-స్టెప్ సంస్థతో ఒప్పందం చేసుకుంది. తమిళనాడులో ఈ కార్యక్రమం సత్ఫలితాలిస్తుండగా, అదే స్ఫూర్తితో రాష్ట్రంలోనూ కృత్రిమ మేధ సాయంతో విద్యా బోధనకు శ్రీకారం చుట్టారు.

అభ్యాసన సామర్థ్యాల సాధనకు సాంకేతిక సాయం

ప్రాథమిక పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలు మెరుగుపర్చేందుకు విద్యా శాఖ ఫౌండేషన్ లిట్రసీ అండ్ న్యూమరసీ(ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. 2027 వరకు ప్రతి విద్యార్థికీ రాయడం, చదవడం,

మిగతా 8వ పేజీలో...

రాయితీపై సమాచారమివ్వండి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ ప్రతినిధి, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 31లోగా క్రమబద్ధీకరణ రుసుము చెల్లిస్తే 25 శాతం రాయితీ వస్తుందని సంబంధిత అధికారులు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని మున్సిపల్ కమిషనర్లను కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. మున్సిపాలిటీల వారీగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి రోజూ దరఖాస్తుల పురోగతిని మెసెజ్ ద్వారా పంపాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు గల కారణాలు తెలపాలని సూచించారు. దరఖాస్తుదారులు క్రమబద్ధీకరణ రుసుము చెల్లించేందుకు ఆన్‌లైన్ ద్వారా, లేదా వార్డు కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్కుల వద్ద చెల్లించేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా బోర్లకు మరమ్మతులు చేయించాలని, అవసరమైన చోట వాటర్ ట్యాంకర్లను ఏర్పాటు చేసి ప్రజలకు నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డీఆర్వో హరిప్రియ, అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా బోనాలు



మేడ్చల్ టౌన్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కల్యాణ వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. రెండో రోజు శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు. మహిళలు బోనాలతో వచ్చి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

పీఏసీఎస్ సేవలు భేష్

సహకార శాఖ రాష్ట్ర కమిషనర్ సురేంద్రమోహన్


రికార్డులను పరిశీలిస్తున్న సహకార శాఖ రాష్ట్ర కమిషనర్ సురేంద్రమోహన్

శామీర్‌పేట, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): శామీర్‌పేట రైతు సహకార సంఘం సేవలు ప్రశంసనీయమని సహకార శాఖ రాష్ట్ర కమిషనర్ సురేంద్రమోహన్ అన్నారు. శనివారం శామీర్‌పేటలోని రైతు సహకార సంఘాన్ని, కార్యాలయాన్ని పరిశీలించారు. సంఘం వ్యాపార లావాదేవీలు, రికార్డులను పరిశీలించారు. సహకార సంఘం పనితీరును సంఘం చైర్మన్ మధుకర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. రైతులకు అందుతున్న ఎరువులు, విత్తనాలు సదుపాయాలపై ఆరా తీశారు. చైర్మన్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంఘం కార్యకలాపాలను వివరించారు. సంఘం సేవలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని వివరించారు. అనంతరం సురేంద్రమోహన్ మాట్లాడుతూ శామీర్‌పేట రైతు సహకార సంఘం సాధిస్తున్న అభివృద్ధిని, పనితీరును ఆదర్శంగా తీసుకోవాలని, ఇక్కడి విధానాలను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. శామీర్‌పేట రైతు సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం యాడారం గ్రామ పరిధిలోని వెంకటొరెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. సహకార శాఖ అదనపు రిజిస్ట్రార్ శ్రీనివాస్ రావు, డీసీఓ వెంకట్‌రెడ్డి, అధికారులు, సంఘం డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్ణాహుతి

ముగిసిన కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు

కీసర, మార్చి1(ఆంధ్రజ్యోతి): కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు ముగిశాయి. శనివారం చివరి ఘట్టం పూర్ణాహుతి నిర్వహించారు. ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ, ఈవో సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం బ్రహ్మోత్సవాల్లో భాగంగా గర్భాలయంలోని మూలవిరాట్‌కు మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయంపై దుష్టశక్తి పడకుండా ఆలయం చుట్టూ బలిహరణ చేశారు. అనంతరం ఆలయ యాగశాలలో వేద పండితుడు గణపతి శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చరణల మధ్య పూర్ణాహుతి నిర్వహించి బ్రహ్మోత్సవాలకు ముగింపు పలికారు. ఈ సందర్భంగా ఆరు రోజులుగా యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించిన వేద పండితులను ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా విద్యార్థులు, యువకులకు నిర్వహించిన ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన వారికి ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ, తదితరులు బహుమతులు అందజేత అభినందించారు.


పూర్ణాహుతిలో ఆలయ చైర్మన్ నారాయణశర్మ, తదితరులు

డబుల్ బెడ్‌రూం ఇళ్లను పంపిణీ చేయాలి

పరిగి, మార్చి 1(ఆంధ్రజ్యోతి): పరిగి తుంకులగడ్డలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను పేదలకు పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.వెంకటయ్య డిమాండ్ చేశారు. పరిగిలో శనివారం ఆయన మాట్లాడారు. పేదల దరఖాస్తులను పరిశీలించి అర్హులకు అలాట్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు రూ.10లక్షలివ్వాలని డిమాండ్ చేశారు. మునిసిపల్‌లో విలీనమైన సుల్తాన్‌పూర్, సయ్యద్ మల్కాపూర్, నస్కల్, రుకుంపల్లి, నజీరాబాద్ తండాల్లో ఉపాధి పనులు చేయాలని కోరారు. సమావేశంలో హబీబ్, సత్తయ్య, యాదయ్య, మాంజిల్, రఘురామ్, చెన్నయ్య, బాలరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటయ్య

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC సంగీత 70 - ఆర్.సి.పురం | SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | SVC యాదగిరి - సంతోష్‌నగర్
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీరాములు 70 - మూసాపేట్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



మీ అభిమాన థియేటర్లలో
GEETHA FILM DISTRIBUTORS

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



SHER FILMS THRO SRI LAKSHMI GAYATRI FILMS 9115995456/9391176659

ఈనెల 5,6 రెండు రోజులు మాత్రమే



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00


ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



వెంకటసాయి 70ఎంఎం - కీసర | శ్రీనివాస 70ఎంఎం - నర్సాపూర్

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



SKML MOTION PICTURES THRO GANESH BHARI 9296509333/9299992713

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00 | SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30 | SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.00,6.00,9.00
SVC యాదగిరి 70 - సంతోష్ నగర్ 11.00,2.00 | విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00 | శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,11.45,2.30,5.20,8.10,10.55 | నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,1.35,4.40,7.45,10.50 | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.10,1.15,4.20,7.25,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,1.20,4.05,7.25,10.20 | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.10,1.15,4.20,7.25,10.30 | మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.10,1.15,4.20,7.25,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.40,1.45,4.50,7.55,11.00 | మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,1.35,4.40,7.45,10.50 | సినీటౌన్ - మియాపూర్ 10.10,1.15,4.20,7.25,10.30

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



V.R.KOLLI



ఇప్పుడు థియేటర్లలో

తెలుగులో

PVR	Forum Mall : 1.55 & 10.35 pm | Inorbit Mall : 8.05 & 10.25 pm | Central Mall : 5.25 pm | L& T Metro Mall : 1.40 & 7.50 pm | Icon Hitech Mall : 2.25 pm | Irrum Manzil Mall : 4.35 & 10.30 pm | RK Mall : 4.50 pm | Moosaram Bagh : 1.30 & 4.20 pm | Atrium Mall : 1.25 pm |
INOX	GVK Theatre : 1.40 pm | GSM Mall : 1.45 pm |
cinépolis	Lulu Mall : 2.10 & 10.05 pm | CCPL Mall : 2.15 & 10.40 pm DSL Mall : 2.00 & 8.10 pm | Sudha Mall : 5.20 & 8.15 pm
PRASADS	NTR Garden : 5.45 pm
MIRAJ CINEMAS	Shalini Shivani : 11.00 pm
GPR MULTIPLEX	1.45 & 10.45 pm.
	and other cinemas.

தமிழில்

PVR	Forum Mall : 4.45 pm | Preston Prime : 1.50 pm
PRASADS	NTR Garden : 10.45 pm
INOX	GSM Mall : 8.00 pm

हिन्दी में

cinépolis	Sudha Mall : 7.50 pm
INOX	MP Mall : 1.30 pm.

SUPER HIT నేడే చూడండి



PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.20am | బీఎస్ఆర్ మాల్ - కొంపల్లి 2.35pm
PVR గలేరియా - పంజాగుట్ట 7.00pm | సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 11.00am | సినీ ప్లానెట్ - కొంపల్లి 4.20pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00am | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.35pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 10.40am | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.00pm
INOX జీఎస్ఎమ్ - మదీనగూడ 11.30am | టివోలి - సికింద్రాబాద్ 11.45am
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.00pm | మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30pm
JP జె.పి.సినిమాస్ - చందానగర్ 7.30pm

PVR ఎస్2 - వరంగల్ 5.05pm | గీతా - నిజామాబాద్ | PVR సినిమాస్ - ఆర్మూర్
శ్రీదేవి - హన్మకొండ | PVR వేణుమాల్ - నిజామాబాద్ | తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - కరీంనగర్ | GHR కాంప్లెక్స్ - కోదాడ | తిరుమల 70ఎంఎం - గజ్వేల్

CINETERIA MEDIA 8106031927/8341689555

SUPER HIT నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ 4.15pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 2.00pm
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 11.00am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.35pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.30pm

PVR ఎస్2 - వరంగల్ | ఏబిఆర్ సినిమాస్ - కరీంనగర్ | PVR సినిమాస్ - ఆర్మూర్ | తిరుమల 70 - మహబూబ్‌నగర్
శ్రీదేవి - హన్మకొండ | గీతా - నిజామాబాద్ | రంగ 70 ఎ/సి - కోదాడ
శ్రీనివాస - కరీంనగర్ | PVR వేణుమాల్ - నిజామాబాద్

NTR CINEMAS

విజయవంతమైన 48వ రోజు



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర 70ఎంఎం - కర్మన్‌ఘాట్ 6.15pm
లక్ష్మికళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 2.30,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 5.30pm | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 8.00pm | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 5.45pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.10pm | జీఎస్ఎమ్ - మదీనగూడ 5.00pm | సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.25pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.45pm | నెక్లెస్ సత్య - కవాడిగూడ 8.00pm | సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
గలేరియా - పంజాగుట్ట 1.30pm | మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.30pm | టివోలి - సికింద్రాబాద్ 4.50pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00am | టి.ఎస్.ఆర్ - కొంపల్లి 5.00pm | మూవీమ్యాక్స్ - మౌలాలి 2.15pm
పివిఆర్ - ముసారాంబాగ్ 2.20pm | డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 2.30pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40pm | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 11.00am



మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15am
మెట్రో 70 - బహదూర్‌పుర 2.30,6.30,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.30am | ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 11.00am | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.25pm
INOX జీఎస్ఎమ్ - మదీనగూడ 1.00pm | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.30pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 8.00pm | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.20pm
టి.ఎస్.ఆర్ మాల్ - కొంపల్లి 12.00pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm

PVR ఎస్2 - వరంగల్ | గీతా - నిజామాబాద్ | GHR కాంప్లెక్స్ - కోదాడ
శ్రీదేవి - హన్మకొండ | PVR వేణుమాల్ - నిజామాబాద్ | తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - కరీంనగర్ | PVR సినిమాస్ - ఆర్మూర్ | మీరజ్ సినిమాస్ - రాయచూర్

'సదరం' కోసం యూడీఐడీ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సీఈవో దివ్యదేవరాజన్, కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అధికారులు

వికారాబాద్, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ప్రత్యేక వైకల్య గుర్తింపు(సదరం) కార్డు కోసం యూడీఐడీ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) సీఈవో దివ్యదేవరాజన్ తెలిపారు. శనివారం సదరం క్యాంప్‌లు, వైకల్య గుర్తింపు కార్డులు, సోలార్ ప్లాంట్ల ఏర్పాటుపై కలెక్టర్లు, డీఆర్డీవో, డీడబ్ల్యూవో, డీసీహెచ్ఎస్ జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్లతో సీఈవో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. సదరం సర్టిఫికెట్ల కోసం యూడీఐడీ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునేలా దివ్యాంగులకు అవగాహ కల్పించాలన్నారు. గతంలో సదరం సర్టిఫికెట్లకు మీ సేవ, వీఎల్ఈ కేంద్రాలను ఆశ్రయించేవారని, ఇప్పుడు వీటితో పాటు యూడీఐడీ పోర్టల్, సొంత ఆండ్రాయిడ్ మొబైళ్లతోనూ రిజిస్ట్రేషన్, స్లాట్లు బుక్ చేసుకోవచ్చని ఆమె తెలిపారు. క్యాంప్‌ల వివరాలను మేసేజ్ ద్వారా తెలియజేస్తామన్నారు. ఈ ప్రక్రియను ఈ మార్చి నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. సదరం కార్డును పోస్టులో దివ్యాంగులకు చేరవేస్తామన్నారు. ఇప్పటికే సదరం ఉన్న వారు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, ప్రస్తుతం అందుతున్న పథకాలు వర్తిస్తాయని స్పష్టం చేశారు. ఈ విషయమై దివ్యాంగులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో సదరం క్యాంపులను నిర్వహించేందుకు 38 మెడికల్ బోర్డులను గుర్తించడం జరిగిందని తెలిపారు. సదరం క్యాంపుల్లో దివ్యాంగులకు ఇబ్బందులు కలుగకుండా సదుపాయాలు కల్పించాలన్నారు. అంగ వైకల్య గుర్తింపు కార్డు నిమిత్తం రిజిస్ట్రేషన్ చేసుకునే విధానంపై మీ సేవ నిర్వాహకులకు శిక్షణివ్వాలని సీఈవో దివ్య సూచించారు. పీఎం కుసుం ప్రాజెక్ట్ కింద గ్రామీణ ప్రాంతాల్లో సోలార్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసుకునేందుకు మహిళా సంఘాలను ప్రోత్సహించాలన్నారు. ఆసక్తి ఉన్న వారి నుంచి దరఖాస్తు స్వీకరించి స్థలాలను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్, సంక్షేమాధికారి ఉమాహారతి, డీఆర్డీవో శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ రామచంద్రయ్య పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి

షాబాద్, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. కొమరబండలోని శ్రీ బుగ్గరామేశ్వరస్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి శనివారం కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్‌తో కలిసి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. ప్రాచీన ప్రసిద్ధ శ్రీ బుగ్గరామేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి తాము పాటుపడతామన్నారు. అందులో భాగంగానే ఆలయ కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. ఉత్సవాల సమయంలో భక్తులకు అవసరమైన వసతులు కల్పించేందుకు ఆలయ కమిటీ కృషి చేయాలని అన్నారు.

కమిటీ చైర్మన్‌గా వెంకటయ్య

శ్రీ బుగ్గరామేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా చేవెళ్ల వెంకటయ్య, వైస్ చైర్మన్‌గా మాధవరెడ్డి, సభ్యులు సత్యనారాయణ, రాణి, సునీత, శ్రవన్‌కుమార్‌లతో ఎండెమెంట్ అధికారి మోహన్‌రెడ్డి, ఈవో శ్రీనివాసులు ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో సర్దార్‌నగర్ ఏఎంసీ చైర్మన్ పి.సురేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు గౌరీసతీష్, సీపీఐ జిల్లా కార్యదర్శి పి.జంగయ్య, ఇతర నాయకులు భార్గవరాం, రాంరెడ్డి, టి.రవీందర్, డి.వెంకట్‌రెడ్డి, ఆగిరెడ్డి, మధుసూదన్‌గుప్తా, పెంటారెడ్డి, మాణయ్య, బి.యాదయ్య, సుభాష్‌చంద్రబోస్, చెన్నయ్య, నర్సింహులు, స్వరూప, సురేందర్, అశోక్, రాజు, అస్మత్‌పాషా, అశ్వక్‌అలీ, లింగం, మాసయ్య, యాదగిరి, రవీందర్‌రెడ్డి, సురేందర్ పాల్గొన్నారు.

'ఈవీ గో కార్డ్ చాలెంజ్'లో రన్నర్స్‌గా గురునానక్ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న విద్యా సంస్థల వైస్ చైర్మన్ జీఎస్ కోహ్లీ తదితరులు

రంగారెడ్డి అర్బన్, మార్చి 1(ఆంధ్రజ్యోతి): తమిళనాడులోని కోయంబత్తూర్‌లో ఇటీవల జరిగిన 12వ జాతీయ స్థాయి ఈవీ గోకార్ట్ డిజైన్ చాలెంజ్ ఎలక్ట్రిక్ వెహికిల్ విభాగంలో ఇబ్రహీంపట్నం గురునానక్ విద్యా సంస్థల విద్యార్థులు రన్నర్స్‌గా నిలిచారు. కోయంబత్తూర్‌లోని కార్ మోటార్ స్పీడ్ వేలో ఐఎస్ఈ మోటార్ స్పోర్ట్స్ నిర్వహించిన ఈ పోటీల్లో దేశ వ్యాప్తంగా 80 ఇంజినీరింగ్ కాలేజీల విద్యార్థులు పాల్గొన్నారు. కుమార గురు కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ టీమ్ విజేతగా నిలిచింది. శనివారం ఇబ్రహీంపట్నంలోని గురునానక్ క్యాంపస్‌లో విద్యా సంస్థల వైస్‌చైర్మన్, వీసీ జీఎస్ కోహ్లి, ఎండీ డా.హెచ్.ఎస్.సైనీ, డైరెక్టర్ సంజీవ్ శ్రీవాస్తవ, ప్రిన్సిపాల్ కె.వెంకట్రావ్, ఎస్.శ్రీనాథరెడ్డి, పార్థసారథి తదితరులు విజేతలను అభినందించారు.

ఈవీ గో కార్ట్ సాంకేతిక లక్షణాలివీ..

ఈవీ గో కార్ట్ హై పెర్ఫామెన్స్ మోటార్ కంట్రోలర్స్‌ను కలిగి ఉంది. ఇది 4.8కిలో మీటర్ల డిశ్చార్జ్ శక్తిని అందిస్తుంది. ఇది 64వి, 75ఏహెచ్ సామర్థ్యంతో లిథియం, అయాన్ బ్యాటరీ ప్యాక్(బీఎంఎస్ మోడల్-జేకే-బి1ఎ 24515పి)తో పని చేస్తుంది. ఈ కాన్ఫిగరేషన్ సరైన సామర్థ్యం, వేగం, చురుకుదనాన్ని నిర్ధారించి డిజైన్ చేసినట్టు ఈవీ గో కార్ట్ గంటకు సుమారు వంద కిలోమీటర్ల గరిష్ట వేగాన్ని సాధించింది. ఈ వాహనం ప్రతీ చార్జికి 90-100 కిలోమీటర్ల దూరం నడుస్తుంది. 5గంటల్లో పూర్తి రీచార్జి చేయొచ్చు.

పేదోళ్లందరినీ ఇంటివారిని చేయడమే ప్రభుత్వ లక్ష్యం



మోడల్ ఇంటి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు రూరల్, మార్చి1(ఆంధ్రజ్యోతి): తాండూరు నియోజకవర్గంలో పేదవాళ్లందరినీ ఇంటి వారిని చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ వద్ద ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన చెనిగేశ్‌పూర్ వాసుల ఇళ్ల నిర్మాణాలపై అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే లబ్ధిదారులతో మాట్లాడారు. 72 గజాల్లో 400 స్క్వేర్‌ఫీట్లలో ఇంటి నిర్మాణాన్ని రూ.5లక్షలతో పూర్తిచేయొచ్చని పేర్కొన్నారు. నియోజకవర్గానికి 15వేల నుంచి 20 వేల వరకు ఇళ్లు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని, మంజూరైన వారంతా ఇళ్లు రాలేదని అనకుండా శ్రద్ధగా నిర్మించుకోవాలని సూచించారు. 72గజాల స్థలంలో హాల్, కిచెన్, బెడ్ రూం, అటాచ్ బాత్ రూమ్ ఇంటిని నిర్మించుకోవచ్చన్నారు. హౌసింగ్ అధికారులు సూచించినట్టే ఇల్లు నిర్మించుకోవాలన్నారు. మొదట రూ.1లక్ష వెచ్చించి బేస్మెంట్ కడితే అధికారులు ఆ లక్షను లబ్ధిదారు ఖాతాలో జమచేస్తారన్నారు. ఇందులో దళారుల ప్రమేయమేమీ ఉండదన్నారు. రెండో దఫా లెంటల్ లెవల్ వరకు నిర్మిస్తే మరో లక్ష, స్లాబ్ వేస్తే రూ.2లక్షలు, నిర్మాణం పూర్తయితే రూ.1లక్ష మొత్తం రూ.5లక్షలు లబ్ధిదారు ఖాతాలో వేస్తామని తెలిపారు. ఎలాంటి అనుమానాలు పెట్టుకోకుండా పనులు ప్రారంభించుకోవాలన్నారు. దశల వారీగా అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్‌చైర్మన్ ఎస్.రవీందర్‌గౌడ్, పీసీసీ కార్యదర్శి ధారాసింగ్, ఎంపీడీవో విశ్వప్రసాద్, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగప్ప, చెనిగేశ్‌పూర్ మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్, వెంకటేష్, మల్లప్ప, రాజుగౌడ్, మాజీ ఎంపీటీసీ రాజ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు సుధాకర్, అనిల్, ఏఎంసీ డైరెక్టర్లు ఉదయభాస్కర్‌రెడ్డి, గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

గోవులంటే ప్రాణం



పశువుల షెడ్డును శుభ్రం చేస్తున్న బక్కని నర్సింహులు

షాద్‌నగర్ అర్బన్, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ఫరూఖ్‌నగర్ మండలం లింగారెడ్డిగూడకు చెందిన మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నాయకుడు బక్కని నర్సింహులుకు చిరు ప్రాయం నుంచే పశుపోషణపై మక్కువ. చదువు తర్వాత వివేకానంద ఆర్గనైజేషన్‌లో పనిచేస్తున్న సమయంలో తెలిసిన రైతులకు పాడి పశువులను ఇచ్చారు. రాజకీయాల్లోకి వచ్చి శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత షాద్‌నగర్‌లో నివాసముంటూ ఒక లేగదూడతో తిరిగి పశుపోషణను ప్రారంభించి, పాడి ఆవులను వృద్ధి చేశారు. ప్రస్తుతం రెండు గిరి జాతి, రెండు ఒలిస్టీన్, ఒక దేశవాళీ, రెండు జర్సీ ఆవులతో పాటు నాలుగు లేగదూడలు ఉన్నాయి.

ఇప్పటి వరకు 21 ఆవులు దానం

పశువులకు తన ఇంట్లోలోనే షెడ్డును ఏర్పాటు చేశారు. ఆయనకు గుంట సాగుభూమి లేకున్నా... పశుపోషణ భారంగా భావించ లేదు. పెరిగిన పశువులను రైతులకు దానమిస్తున్నారు. ఇప్పటికి 21 ఆవులను దానంచేశారు. పట్టణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయానికి రూ.98వేలతో కొన్న ఒంగోలు జాతి దూడను అందజేశారు. భూములున్న రైతులే పశుపోషణను వదులుకుంటున్న ఈ సమయంలో బక్కని నర్సింహులు పశుపోషణను కొనసాగిస్తున్నారు. పశువుల పోషణ పెరిగితేనే సంవృద్ధిగా పాలు, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు వస్తాయని, అప్పుడే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవిస్తారని ఆయన నమ్మకం. సామాజిక బాధ్యతగా అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ పాడి పశువులను పోషించాలని నర్సింహులు కోరారు.

నువ్వుల సాగులో సస్యరక్షణ పాటించాలి



నువ్వుల మొలకలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త, రైతులు

మాడ్గుల, మార్చి 1(ఆంధ్రజ్యోతి): కొత్తగా వచ్చిన నువ్వు విత్తనాల సాగుపై రైతులు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు అన్నారు. నూనె గింజల సాగుకు ప్రోత్సాహంలో భాగంగా జాతీయ నూనె గింజల పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అభివృద్ధి చేసిన నూతన నువ్వు వంగడాలను నాగిళ్లలో సాగుచేశారు. ప్రస్తుతం మొలక దశలో ఉన్న పంటను శనివారం శాస్త్రవేత్త జవహర్ పరిశీలించారు. సేవాస్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించి లాభాలబాట నడవాలన్నారు. అలాగే ఆధునిక సాగు విధానాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సత్తయ్య, బండ నర్సింహ, బర్రె శ్రీశైలం, లక్ష్మయ్య, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

వందశాతం పన్నుల వసూలే లక్ష్యం

- వికారాబాద్ డీపీవో జయసుధ



మాట్లాడుతున్న డీపీవో జయసుధ

బషీరాబాద్, మార్చి 1(ఆంధ్రజ్యోతి): వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని వికారాబాద్ జిల్లా పంచాయతీ అధికారి జయసుధ అన్నారు. శనివారం బషీరాబాద్ ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి విలేకరులతో మట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 594 పంచాయతీల్లో ట్యాక్సులు, కమర్షియల్, ట్రేడ్ లైసెన్సు పన్ను వసూళ్ల రూ.9.56కోట్లు లక్ష్యం కాగా, 85 శాతం పూర్తయ్యాయని తెలిపారు. పంచాయతీలకు రావాల్సిన రూ.10కోట్ల ఎస్ఎఫ్‌సీ నిధులు అరకొరగా రావడంతో ఇబ్బందులున్నాయన్నారు. ఆ నిధులు కూడా పారిశుధ్య కార్మికుల జీతాలకే సరిపోతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.60కోట్లు రావాల్సి ఉండగా ఏడాదిగా నిలిచిపోయాయన్నారు. వేసవి దృష్ట్యా గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. నీటి సమస్య రాకుండా చూడాలని ఎంపీడీవోలు, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు, సిబ్బందికి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన కొనసాగుతోందన్నారు. గ్రామాల్లోని 406 పశువుల నీటి తొట్లలో పశువుల దాహార్తి తీర్చేందుకు నీరు నింపాలని పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అంతకు ముందు కార్యదర్శులతో ఇంటి పన్నుల వసూళ్లపై గ్రామాల వారీగా సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో విజయ్‌కుమార్, సూపరింటెండెంట్ విజయకుమారి, ఎంపీవో జయకర్ పాల్గొన్నారు.

రూ.880 కోట్లు

- డీసీసీబీలో పేరుకున్న బకాయిలు

(ఐదో పేజీ తరువాయి)

రూ.880కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. ఒక్క యాచారం సొసైటీలో 925మంది రైతుల నుంచి రూ.27కోట్ల బకాయిలున్నాయి. వాటిని ఎలా వసూలు చేయాలని డీసీసీబీ అధికారులు, పాలకవర్గం తర్జనభర్జన పడుతున్నారు. ఇప్పటికే మొండిబకాయిల వసూళ్లకు నోటీసులు జారీ చేశారు. ఒకప్పుడు జిల్లాలోనే ఆదర్శంగా నిలిచిన యాచారం సొసైటీలో రూ.27కోట్ల బకాయిలుండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. రుణాల రికవరీపై సొసైటీ అధికారులు, పాలకవర్గ సభ్యులు గ్రామాల బాటపట్టారు. రుణాలను చెల్లిస్తే మళ్లీ కొత్తరుణాలను అందిస్తామని అవగాహన కల్పిస్తున్నారు.

రుణాల రికవరీకి చర్యలు



రాష్ట్రంలోనే డీసీసీబీ బ్యాంక్‌ను ఆదర్శంగా మార్చేందుకు కృషి చేస్తున్నాం. తీసుకున్న రుణాల రికవరీకి చర్యలు తీసుకుంటున్నాం. దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణ బకాయిలున్న గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. యాచారం మండలం మాల్‌లో కొత్తగా సొసైటీ ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. సొసైటీలకు బకాయిలు చెల్లించి తోటి రైతులకు రుణాలందించేందుకు సహకరించాలని రుణ గ్రహీతలను కోరుతున్నాం.

\- కొత్త కురుమ సత్తయ్య, డీసీసీబీ చైర్మన్

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న లీడ్ బ్యాంక్ మేనేజర్ కుసుమ

ఆమనగల్లు, మార్చి 1(ఆంధ్రజ్యోతి): బ్యాంక్‌ల ద్వారా వ్యవసాయ అభివృద్ధికి, పెట్టుబడికి తీసుకుంటున్న రుణాలను రైతులు సద్వినియోగం చేసుకొని నిర్ణీత గడువులోగా చెల్లించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ కుసుమ కోరారు. వ్యవసాయ రంగానికి బ్యాంకులు విరివిగా రుణాలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆమనగల్లు రైతు వేదికలో శనివారం 'వ్యవసాయం, గ్రామీణ శ్రేయస్సు, బడ్జెట్ ప్రాముఖ్యత'పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఏవో శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో ఎల్‌డీఎం కుసుమ, ఏడీఏ శోభారాణి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని మోదీ సందేశం, వ్యవసాయ రంగం అభివృద్ధికి రైతులు చేయాల్సిన కృషిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కుసుమ మాట్లాడుతూ.. నేల స్వభావాన్ని పంటలు సాగుచేసి దిగుబడులు పెంచుకోవాలన్నారు. ఏడీఏ మాట్లాడుతూ.. ఆధునిక సేద్యం, సేంద్రీయ ఎరువుల వినియోగం లాభదాయకమన్నారు. ఆరుతడి పంటలపై దృష్టిసారించాలన్నారు. పంట రుణాలను సకాలంలో చెల్లించి రాయితీలు పొందాలని తెలిపారు. కార్యక్రమంలో ఏవోలు అరుణకుమారి, రేణుక చక్రవర్తిని, శ్రీలత, ఏఈవోలు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

రైతులకు సులభంగా రుణాలిచ్చేందుకు కృషి



మాట్లాడుతున్న జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్

మూడుచింతలపల్లి, మార్చి 1(ఆంధ్రజ్యోతి): రైతులకు తక్కువ వడ్డీతో పంట రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్ అన్నారు. శనివారం మూడుచింతలపల్లిలోని రైతు వేదికలో కేంద్ర బడ్జెట్ 2025-2026 ప్రకటనల అమలు, వ్యవసాయ వృద్ధి, ఉత్పాదకత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా సవరించిన వడ్డీ రాయితీ కింద రుణ పరిమితిని ప్రభుత్వం రూ.3 లక్షల నుంచి రూ.5లక్షలకు పెరిగిందన్నారు. వ్యవసాయ వృద్ధి, ఉత్పాదకతను పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కొత్త కేంద్ర బడ్జెట్‌పై చర్చించేందుకు వ్యవసాయం, గ్రామీణ శ్రేయస్సుపై వెబినార్ జరిగిందన్నారు. తక్కువ వడ్డీతో రుణాన్ని సులభంగా పొందేలా చేయడానికి, రైతులకు పూచీకత్తు లేని కేసీసీ రుణాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.1.6లక్షల నుంచి రూ.2లక్షలకు పెంచిందని ఆయన తెలిపారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న రుణ పరపతిని రైతులు సద్వినియోగం చేసుకొని సాగు చేసుకుంటూ సకాలంలో తిరిగి చెల్లించాలని ఆయన కోరారు.

విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి



పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

పెద్దేముల్, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానుండడంతో తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ శనివారం పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలోని గదులన్నింటినీ చూసి సమస్యలేమైనా ఉన్నాయా? అని పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ నెల 5 నుంచి 22వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9నుంచి 12గంటల వరకు పరీక్షలు కొనసాగుతాయి. హాజరయ్యే విద్యార్థులు ఉదయం 8.30గంటలకల్లా పరీక్ష కేంద్రం ఆవరణలో ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. విద్యార్థులకు సౌకర్యాలు ఉన్నాయా? లేదా? అనే విషయాలను తెలుసుకునేందుకు తహశీల్దార్ కేంద్రాన్ని పరిశీలించారు. ప్రిన్సిపాల్ నర్సింహులును అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు ప్రారంభమయ్యే రోజు నుంచి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఈ సందర్భంగా తహసీల్దార్ తెలిపారు.

లారీ ఢీకొని విద్యార్థి మృతి

- బైక్‌పై వెళ్తుండగా ఘటన



మృతిచెందిన మనోజ్‌రెడ్డి

ఆదిబట్ల, మార్చి 1(ఆంధ్రజ్యోతి): లారీ ఢీకొనడంతో బీటెక్ స్టూడెంట్ మృతిచెందిన ఘటన రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.. సరూర్ నగర్ మండలం, బైరామల్‌గూడ గ్రామం, రెడ్డికాలనీ సాగర్ ఎన్‌క్లేవ్‌కు చెందిన కొంతం మనోజ్‌రెడ్డి(19) అతడి స్నేహితుడు అన్వేష్‌రెడ్డి ఇబ్రహీంపట్నం సమీపంలోని మంగల్‌పల్లిలో గల భారత్ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ ఫస్టియర్ చదువుతున్నారు. శనివారం ఉదయం మనోజ్‌రెడ్డి, అన్వేష్‌రెడ్డిలు బైక్‌పై సాగర్ రింగ్ రోడ్డు నుంచి కాలేజీకి వస్తున్నారు. ఈ క్రమంలో తుర్కయంజాల్‌లోని ఆరోగ్య ఆసుపత్రికి వద్దకు రాగానే బైక్‌ను వెనకాల నుంచి లారీ ఢీకొట్టింది. దాంతో మనోజ్‌రెడ్డి లారీకింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయాలైన అన్వేష్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మృతుడు మనోజ్‌రెడ్డి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

శంషాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తనిఖీలు

- అనుమతి లేని లే అవుట్ల రిజిస్ట్రేషన్ల పరిశీలన



సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహిస్తున్న స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ బుద్ధజ్యోతి

శంషాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : శంషాబాద్ లోని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాన్ని శనివారం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ బుద్ధజ్యోతి తనిఖీలు నిర్వహించారు. కార్యాలయంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఎలా కొనసాగుతుందో పరిశీలించారు. ఎల్ఆర్ఎస్‌కు సంబంధించిన వివరాలను సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు. అలాగే శంషాబాద్ మండలం, మున్సిపాలిటీ పరిధిలోని అనుమతి లేని లేఅవుట్లలో జరుగుతున్న రిజిస్ట్రేషన్లపై కూడా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ పరిశీలించారు. ప్రజలకు మెరుగైన సేవలందించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఉన్నంట్టుండి తనిఖీలు జరుగుతుండటంతో రిజిస్ట్రేషన్లకు వచ్చిన వారు అవాక్కయ్యారు. కాగా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో తనిఖీలు స్థానికంగా చర్చనీయాంశమైంది.

ప్రజలు సామరస్యంగా మెలగాలి

మేడ్చల్ ప్రతినిధి, మార్చి 1(ఆంధ్రజ్యోతి): నెల రోజుల పాటు నిర్వహించే రంజాన్ ఉపవాస దీక్షలను సామరస్యంగా, శాంతియుతంగా నిర్వహించుకోవాలని మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో శనివారం ముస్లిం మతపెద్దలు, బీజేపీ నాయకులతో కలిసి పీస్ సమావేశం నిర్వహించారు. మసీదుల వద్ద, ఇతర ప్రార్థనా స్థలాల వద్ద ఇతరులకు ఇబ్బందులు కలగకుండా మత పెద్దలు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రార్థన స్థలాల వద్ద అనుమానితులు కనబడితే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, ట్రాఫిక్ సీఐ హనుమాన్‌గౌడ్, వివిధ వర్గాల పుర ప్రముఖులు పాల్గొన్నారు.



మేడ్చల్ పీఎస్‌లో పీస్ మీటింగ్ నిర్వహిస్తున్న పోలీసులు

తాండూరులో ఆరోగ్య కేంద్రాలను పరిశీలించిన కేరళ డాక్టర్లు



ఆస్పత్రి సిబ్బందితో మాట్లాడుతూ వివరాలు తెలుసుకుంటున్న పీఆర్సీ కేరళ డాక్టర్లు

తాండూరు, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): తాండూరులోని ఆరోగ్య కేంద్రాల్లో అందిస్తున్న వైద్య సేవలపై కేరళ పీఆర్సీ వైద్య బృందం సభ్యుడు డాక్టర్ రాజేష్, డాక్టర్ సురేష్ పరిశీలించారు. పట్టణ ఆరోగ్య కేంద్రం (ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం), ఘనాపూర్ వార్డులోని ఆరోగ్య కేంద్రాన్ని శనివారం పరిశీలించి వైద్య సిబ్బందితో మాట్లాడారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న ఆయుష్మాన్ భారత్, ఆరోగ్య మదిర్ సీహెచ్‌సీలో వైద్య సేవల పురోగతిపై ఆరా తీశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ రవీంద్‌యాదవ్, పీఆర్సీ వైద్యులు గిరిధర్, బుచ్చిబాబు, రవీంద్ర, మాజీ కౌన్సిలర్ సోమశేఖర్, ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

ఆలయాల ట్రస్టు బోర్డు ఏర్పాటుకు సన్నాహాలు

ఘట్‌కేసర్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని శివారెడ్డిగూడలో గల శ్రీ ఆంజనేయ, మల్లికార్జునస్వామి ఆలయాలకు ట్రస్టును ఏర్పాటు చేసేందుకు ఎండోమెంట్ శాఖ చర్యలు చేపట్టింది. ట్రస్టు బోర్డు ఏర్పాటుకు దరఖాస్తులను కోరుతూ ఉత్తర్వులను జారీచేసింది. బోర్డు సభ్యులుగా చేరగోరేవారు 20రోజుల్లోగా ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్‌కు దరఖాస్తు చేసుకోవాలని ఉత్తర్వుల్లో కోరారు.



శివారెడ్డిగూడలోని ఆంజనేయ, మల్లికార్జున స్వామి ఆలయం

ఆర్మీ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి


ఆందోళన చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

మేడ్చల్ ప్రతినిధి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఆర్మీ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. ఆర్మీకళాశాలను బీబీనగర్ మండలం, అన్నపట్లం నుంచి తరలించి అంకుశాపూర్‌లో ఏర్పాటు చేయడంపై శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్ని వసతులతో అన్నంపట్ల వద్ద కొనసాగుతున్న ఆర్మీ కళాశాలను ప్రిన్సిపాల్ తన స్వలాభం కోసం కావాలనే అంకుశాపూర్‌కు తరలించారని ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీ నుంచి ఉస్మానియా యూనివర్సిటీ కి తరలించారని, శారీరక శిక్షణ శిక్షకులు, నైపుణ్యం గల అధ్యాపకులు, ఆర్మీ డైరెక్టర్, మేజర్ పోస్టు ఖాళీగా ఉందని, ఆర్మీ శిక్షణకు కావాల్సిన వసతులు కల్పించడం లేదని ఆరోపించారు. 400 మందికి అన్నం తయారు చేసి 1200 మందికి వడ్డిస్తున్నారని, అన్నం సరిగ్గా లభించడం లేదని వాపోయారు. మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, నాయకులు మహిపాల్‌రెడ్డి, మాజీ కౌన్సలర్ బండారి అంజనేయులు గౌడ్‌లు విద్యార్థుల తల్లిదండ్రులు చేస్తున్న ఆందోళనకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, ప్రధానకార్యదర్శి నర్సయ్య, కోశాధికారి యుగేందర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలి

దుద్యాల, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలని కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్ఐ యాదగిరి అన్నారు. మండలంలోని చెట్లుపల్లి తండా కేజీబీవీ పాఠశాలలో శనివారం విద్యార్థులకు సైబర్ నేరాలు, పదో తరగతి పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాధిక పాల్గొన్నారు.

క్రమశిక్షణతో మెలగాలి

తాండూరు, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని హైదరాబాద్ జోన్-1 ఏజీఎం వెంకట్ అన్నారు. తాండూరు పట్టణం పాత కుంటలో ఉన్న శ్రీ చైతన్య హైస్కూల్‌లో ఫ్యామిలీ బ్లూమ్ కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు. ప్రతీనెల స్వీయ క్రమశిక్షణ, నైతిక విలువలు, సాంకేతిక అభివృద్ధి, పరిజ్ఞానం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. కోఆర్డినేటర్ వీరాస్వామి మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థ క్షీణిస్తున్న ఈ రోజుల్లో పెద్దల పాదపూజ చేసి ప్రేమానురాగాలు కొనసాగించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇన్‌చార్జి అనిత, ఏవో మురళి మనోహర్‌రెడ్డి, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

శుభప్రద్ పటేల్‌ను కలిసిన బీఆర్ఎస్ పట్టణ నూతన కార్యవర్గం


శుభప్రద్ పటేల్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన గోపాల్

వికారాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పట్టణ నూతన కార్యవర్గం శనివారం బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి పార్టీ బలోపేతం కోసం చర్చించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గోపాల్, కార్యనిర్వాహక అధ్యక్షుడు సుభాన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, వికారాబాద్ మండల అధ్యక్షుడు నారేగూడెం మహిపాల్‌రెడ్డి, మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు అశోక్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ సంఘం నూతన కమిటీ

కొడంగల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): గత కొన్ని సంవత్సరాలుగా అంబేడ్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా యు.రమేశ్‌బాబు కొనసాగగా పూర్తి స్థాయిలో కమిటీ లేకపోవడంతో నూతన నియోజకవర్గ కమిటీని ఎన్నుకున్నట్లు అంబేడ్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు సి.శ్రీనివాసులు తెలిపారు. ఆయన శనివారం కొడంగల్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలు నూతన నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సంఘం ఉపాధ్యక్షుడిగా లక్ష్మణ్, చందు, ప్రధాన కార్యదర్శిగా ఎల్.బాలు, కార్యదర్శి రాములు, కృష్ణ, కోషాధికారిగా సురేశ్‌బాబుతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

ఉచిత శిక్షణ

వికారాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): మగ్గం పనికి స్వర్ణ భారత్ ట్రస్ట్‌లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జీఎంఆర్ వరలక్ష్మీ వారి సహకారంతో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ట్రస్ట్ యూనియన్ రసెట్ డైరెక్టర్ జీఎస్ఆర్ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. స్వర్ణభారత్ ట్రస్టు ముచ్చింతల శంషాబాద్‌లో మార్చి 3వ తేదీ నుంచి 30 రోజుల పాటు ఉచిత శిక్షణ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ పొందు వారు 19-45 సంవత్సరం మధ్య వయసు కలిగి ఉండాలని తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత శిక్షణతో పాటు ఉచిత భోజన సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. ఆధార్, రేషన్ కార్డులతో పాటు మూడు ఫొటోలతో హాజరు కావాలని తెలిపారు. శిక్షణ పొందేందుకు రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాలకు చెందిన గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారై ఉండాలని ఆయన తెలిపారు. మిగితా సమాచారం కోసం 7893121143, 9391487797, 9177141712 నెంబర్లను సంప్రదించాలన్నారు.

వైభవంగా అభయాంజనేయస్వామి జాతర


పల్లకీ సేవలో పాల్గొన్న గ్రామస్థులు

కొడంగల్ రూరల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సంగాయిపల్లి శివారులో స్వయంభూ వెలిసిన శ్రీఅభయాంజనేయస్వామి జాతరను శనివారం ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో మొదటి రోజు ఆలయంలో పంచామృత అభిషేకం, సింధూరలేపనం, పుష్పార్చన అలంకరణ, నైవేద్యం, మంగళహారతి తదితర పూజా కార్యక్రమంలో నిర్వహించారు. స్వామివారి పల్లకీ సేవను వైభవంగా నిర్వహించారు.

ఎస్సీ వర్గీకరణ అమరుల త్యాగఫలమే


కులకచర్ల: అమరవీరులకు ఎమ్మార్పీఎస్ నాయకుల నివాళి

పెద్దేముల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): అమరుల త్యాగ ఫలంతోనే ఎస్సీ వర్గీకరణ సాకారమైందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కె.మల్లికార్జున్‌మాదిగ అన్నారు. మండల కేంద్రంలో శనివారం మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద అమరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సీలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి స్వామిదాస్‌మాదిగ, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్, రియాజ్, ఉమాశంకర్ మాదిగ, గోపాల్‌మాదిగ, హరిసుదన్, డీవై.నర్సింహులు, రవీందర్, ప్రేమ్‌కుమార్, రాజు పాల్గొన్నారు.

వికారాబాద్: అమరవీరులకు మరణం లేదని జగతి ఉన్నంత కాలం సజీవంగా జీవించే ఉంటారని మహజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగ పేర్కొన్నారు. శనివారం మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆయన కార్యాలయంలో మాదిగ అమృత వీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ దళిత సంఘాల నాయకులు జగదీశ్, ఎమ్మార్పీఎస్ నాయకులు అనంతయ్య, రాజు, మధు, మనీ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

చౌడాపూర్: మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మొగులయ్య, అశోక్, చెన్నయ్య, మాసయ్య, చెన్నయ్య, కుమార్, మహేశ్, విజయ్, బాలకిష్టయ్య, రాములు పాల్గొన్నారు.

కులకచర్ల: మండల ఎమ్మార్పీఎస్ సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు ప్రాణాలర్పించిన అమరవీరులకు కులకచర్ల చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహం ముందు శనివారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, జిల్లా నాయకులు వెంకట్రాములు, అధికార ప్రతినిధి మొగులయ్య, వెంకటయ్య, నాగరాజు పాల్గొన్నారు.

కొడంగల్: ఏబీసీడీ వర్గీకరణ కోసం పోరాటం చేసిన అమరవీరులకు నివాళులర్పించినట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అంజి, యు.రమేశ్‌బాబు, ఎరన్‌పల్లి శ్రీనివాస్, దస్తప్ప తెలిపారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో శనివారం అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, హన్మప్ప, కనకప్ప, సాయిలు, శివకుమార్, రమేశ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యాలాల: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద శనివారం ఎమ్మార్పీఎస్ నాయకులు అమర వీరుల చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి డప్పు మహేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ యాలాల మండల అధ్యక్షుడు మెట్లి సూర్య ప్రకాష్ మాదిగ మాట్లాడుతూ 30ఏళ్ల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ కల సాకారినికి అమరవీరుల త్యాగాలే కారణమన్నారు.

దోమ: మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో శనివారం మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం మండల అధ్యక్షుడు బందెయ్య ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు ప్రాణాలర్పించిన అమరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్, లక్ష్మణ్, నర్సింహులు, యాదయ్య, వెంకయ్యకుమార్, రాములు, పాండు, కిష్టయ్య, శంకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

బడిలో ఏఐ పాఠాలు

(5వ పేజీ తరువాయి)

సంఖ్య భావనతోపాటు చతుర్విధ ప్రక్రియలు రావాలని లక్ష్యం పెట్టుకున్నా ఆశించిన స్థాయిలో లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. దీంతో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సాంకేతికతను వినియోగించుకునే దిశగా కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. ల్యాబులు ఏర్పాటు చేసి కంప్యూటర్, ఇయర్ హెడ్స్, స్పీకర్‌తోపాటు లాగిన్ ఐడీ ఇచ్చారు. ఎక్స్‌స్టెప్‌లో ఫౌండేషన్ ఏఐ లెర్నింగ్ టూల్స్, అసిస్టెడ్ లాంగ్వేజ్ లెర్నింగ్(ఏఎల్ఎల్), అసిస్టెడ్ మ్యాథమెటిక్ లెర్నింగ్(ఏఎంఎల్) ఇన్‌స్టాల్ చేశారు.

అర్థమైతేనే మరో పాఠ్యాంశంలోకి..

విద్యార్థులు ఎఫ్ఎల్ఎన్ ద్వారా నేర్చుకున్న అంశాలను కంప్యూటర్ ముందు తప్పుగా చదివితే.. తప్పుల కనుగుణంగా లోపాలను గుర్తిస్తుంది, జిల్లాలో ఎంపిక చేసిన ఆరు ప్రాథమిక పాఠశాలల్లో 3, 4, 5 తరగతుల్లో కొనసాగుతున్న విద్యార్థుల్లో చదువుల్లో వెనకబడిన వారిలో విద్యార్థుల సంఖ్యకనుగుణంగా 5, 10, 20 మందిని ఒక్కో బ్యాచ్‌గా విభజించి ఒక్కో బ్యాచ్‌కు తెలుగు, గణిత అభ్యాసాలపై 20, 40 నిమిషాల వంతున పాఠ్యాంశాల బోధన ఉంటుంది. ఇందులో 70 శాతానికి పైగా సరైన సమాధానాలు సాధిస్తేనే మరో పాఠ్యాంశం నేర్చుకునేందుకు అవకాశం ఉంటుంది. అంతకంటే తక్కువగా మార్కులు వస్తే ఆ పాఠ్యాంశాన్ని మరోసారి అభ్యాసం చేయాల్సి వస్తుంది. ప్రస్తుతం తెలుగు అభ్యాసన తరగతులు కొనసాగుతున్నాయి. తరగతుల నిర్వహణను విద్యాశాఖ అధికారులతోపాటు ఏక్ -స్టెప్ సంస్థ ప్రతినిధులు పర్యవేక్షిస్తున్నారు. విద్యార్థుల పురోగతిపై సమీక్ష నిర్వహించి రాష్ట్ర విద్యా శాఖకు నివేదిక అందజేస్తారు. పైలెట్ ప్రాజెక్టు వియవంతమైతే ఈ విధానాన్ని అన్ని పాఠశాలలకు వర్తింపజేయాలన్న యోచనలో ప్రభుత్వం ఉంది.

ఎంపికైన పాఠశాలలు ఇవే..

పైలెట్ ప్రాజెక్ట్ కింద జిల్లాలో ఆరు ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేశారు. తాండూరు మండలంలో తాండూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, కొడంగల్ మండలంలో ప్రభుత్వ కేంద్ర ప్రాథమికోన్నత పాఠశాల, పరిగిలో గడిసింగాపూర్, వికారాబాద్ మండలంలో పులుమద్ది, దోమలో బొంపల్లి, కోట్‌పల్లిలో ఎన్నారం ప్రాథమిక పాఠశాలలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత సాయంతో విద్యా బోధన అందించేందుకు ఎంపిక చేశారు. ఈ ఆరు పాఠశాలల్లో మొత్తం 578 మంది విద్యార్థులు చదువుతుండగా, బాలురు 287, బాలికలు 291 మంది ఉన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద జడ్పీ ఉన్నత పాఠశాలల ఆవరణలోని ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేశారు. కంప్యూటర్లు, ఇంటర్నెట్ సదుపాయం కల్పించారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన ఈ ఆరు పాఠశాలల్లో ఫిబ్రవరి 24న కంప్యూటర్ ల్యాబ్‌లను ప్రారంభించి ఏఐ సాయంతో విద్యా బోధనను ప్రారంభించారు.

రంజాన్‌కు ఏర్పాట్లు చేయండి


తాండూరు: ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ముస్లిం మత పెద్దలు

తాండూరు, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ముస్లింల పవిత్ర మాసం రంజాన్‌ను పురస్కరించుకుని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలు శాఖల అధికారులు, ముస్లిం మతపెద్దలతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. రంజాన్ మాసంలో ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేసి రంజాన్ పర్వదినాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, ముస్లింపెద్దలు అబ్దుల్‌రవూఫ్, సర్దార్‌ఖాన్, తహసీల్దార్ తారాసింగ్ ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తాండూరు నియోజకవర్గంలోని 17మంది లబ్ధిదారులకు రూ.33లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం తాండూరు నియోజకవర్గం పరిధిలోని తాండూరు పట్టణం, తాండూరు, పెద్దేముల్, బషీరాబాద్, యలాల మండలాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కుటుంబసభ్యులకు అందజేశారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎంఈవో

యాలాల: యాలాల ఎంఈవో డి.రమేశ్ నూతనంగా నియమితులైన సందర్భంగా తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు సి.కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు, రాష్ట్ర నాయకులు మొగులయ్య లక్ష్మయ్య ఉన్నారు.

మైనార్టీ హక్కుల పోరాట సమితి నూతన కమిటీ

కొడంగల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మైనారిటీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం స్థానిక షాదీఖానాలో నూతన నియోజకవర్గ, మండల, పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు వాహబ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కన్వీనర్‌గా సలాం, కోకన్వీనర్‌గా మొహ్మద్ రఫీక్, నజీర్, పట్టణ కన్వీనర్‌గా అబ్దుల్ రవూఫ్, కోకన్వీనర్‌గా మొహ్మద్ హకీమ్, మండల కన్వీనర్‌గా మహిమూద్‌తో పాటు కోస్గి మండల కన్వీనర్‌గా మొహ్మద్ సిరాజ్, కోకన్వీనర్లుగా మొహ్మద్ అజర్, రఫీక్ ఖాన్, మొహ్మద్ యూసుఫ్‌ను ఎన్నుకున్నారు.

కేటీఆర్‌ను కలిసిన రాంచందర్‌రావు



వికారాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాంచందర్ రావు, ఆయన కుమారుడు యువనేత చైతన్యలు మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం కేటీఆర్ నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆ సందర్భంగా వారు ప్రస్తుత రాజకీయ అంశాలపై చర్చించారు.

సంక్షిప్తంగా..

ఆత్మరక్షణకు కరాటే దోహదం

కులకచర్ల: రాంపూర్ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో మూడు నెలలుగా నిర్వహించిన రాణి లక్ష్మీబాయి ఆత్మరక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. కరాటేలో ప్రతిభ కనబర్చిన బాలికలకు కులకచర్ల ఎస్ఐ అన్వేష్‌రెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సబిత, పీఈటీ అనూష పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

కులకచర్ల: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కేజీబీవీ ప్రిన్సిపాల్ దేవి తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు శనివారం చిత్రలేఖనంపై పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కలెక్టర్ ఆదేశాలతో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.

ఎంఐఎం జెండా ఆవిష్కరణ

ధారూరు: ఎంఐఎం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ మండలాధ్యక్షుడు మోహిజ్ ఖురేషి శనివారం ధారూరులో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నాయకులు సల్మాన్, ఎండీ. సబీల్ పాల్గొన్నారు.

ధారూరు మార్కెట్‌లో కందులు, వేరుశనగ బీట్లు

ధారూరు: ధారూరు వ్యవసాయ మార్కెట్‌లో శనివారం సాయంత్రం కందులు, వేరుశనగ బీట్లు నిర్వహించారు. బీట్లలో కందులు క్వింటాలుకు రూ7,180ల నుంచి రూ.7,500ల వరకు, వేరుశనగ క్వింటాలుకు రూ.5,950 నుంచి రూ.6,660ల వరకు ధర పలికాయి. కాగా కందులు 392క్వింటాళ్లు, వేరుశనగ 102 క్వింటాళ్లు కొనుగోళ్లు జరిగాయని మార్కెట్ అధికారి సిద్దమ్మ తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

ధారూరు: ధారూరు కేజీబీవీలో ఖాళీగా ఉన్న సీఆర్‌టీ బయోలాజికల్ పోస్టుకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని ఎస్‌వో స్రవంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 6 నుంచి 10 తరగతుల వరకు విద్యార్థినులకు బోధించే అనుభవం ఉన్న వారు ఒరిజినల్ సర్టిఫికెట్లతో తమను సంప్రదించాలని సూచించారు. ఈ నెల 3వ తేదీ వరకు తమ దరఖాస్తులను అందజేయాలని కోరారు.

చలివేంద్రం ప్రారంభం

మోమిన్‌పేట్: వేసవిని దృష్టిలో ఉంచుకొని శనివారం మండల కేంద్రంలోని సంతలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. స్థానికులు ఆయనను శాలువాతో సన్మానించారు.

సీసీరోడ్డు పనుల పరిశీలన

బషీరాబాద్: మండల కేంద్రంలోని సీహెచ్‌సీ ఆస్పత్రి వద్ద రూ.10లక్షల ఉపాధిహామీ పథకం నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను శనివారం బషీరాబాద్ ఏఎంసీ చైర్మన్ జి.మాధవరెడ్డి, సొసైటీ వైస్‌చైర్మన్ అజయ్‌ప్రసాద్ పరిశీలించారు.

పంచాయతీ భూమిని సర్వే చేయాలి

బషీరాబాద్: గ్రామ పంచాయతీ భూమికి సమీపంలోని ఓ రైతు తన పొలం వద్ద ప్లాట్లు చేసి విక్రయిస్తున్నాడని, తమ తండా భూమి ఎంతవరకు ఉందో సర్వే చేసి ఇవ్వాలని నంద్యానాయక్‌తండా వాసులు మాజీ సర్పంచ్ శంకర్ ఆధ్వర్యంలో శనివారం బషీరాబాద్ తహసీల్దార్ వై.వెంకటేష్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

పరిగి: వేసవిని దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా చూడాలని పరిగి ఎంపీడీవో ఎంఏ కరీం అన్నారు. తాగునీరు. ఉపాధిహామి పనులపై శనివారం పంచాయితీ కార్యదర్శులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉపాధి పనులు కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీవో, ఏపీవో, కార్యదర్శులు పాల్గొన్నారు.

25 శాతం రాయితీని వినియోగించుకోవాలి

పరిగి: ఎల్ఆర్ఎస్ 2020 కింద అనుమతులు లేని లేఅవుట్లలో ప్లాట్లు కొన్నవారికి 25శాతం రాయితీతో రెగ్యులరైజ్ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందని పరిగి మునిసిపల్ కమిషనర్ వెంకటయ్య తెలిపారు. ఈనెల 31లోపు రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారికి ఎల్ఆర్ఎస్‌లో రాయితీ వర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 96523224858 నంబరును సంప్రదించవచ్చని తెలిపారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

దౌల్తాబాద్: యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని ఎస్ఐ రవిగౌడ్ అన్నారు. ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశానుసారం శనివారం దౌల్తాబాద్‌లో పోలీసు కళాజాత బృందం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు, ఆన్‌లైన్ మోసాలు, రోడ్డు భద్రత తదితర వాటిపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఘనంగా ఆదర్శ పాఠశాల వార్షికోత్సవం

తాండూరు రూరల్: ఐనెల్లి ఆదర్శ పాఠశాల, కళాశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. శనివారం ప్రిన్సిపాల్ శ్రీదేవి ఆధ్వర్యంలో వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

హనుమాన్ చాలీసా పారాయణం

కొడంగల్: కొడంగల్ పట్టణ శివారులోని సిద్ధనొంపు ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తి శ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం చదివారు. హిందూ వాహిని సభ్యులు, యువకులు 75వ వారం పూర్తయిన సందర్భంగా హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొన్నారు.

వైభవంగా నవగ్రహ ప్రతిష్ఠాపన

కోట్‌పల్లి: శివ భక్త మార్కండేయ ఆలయంలో 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవగ్రహ ప్రతిష్ఠాపన, దీపారాధన, హోమాలు మంగళహారతి, మహాగణపతిపూజ నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

మేడ్చల్ ప్రతినిధి: ఉద్దెమర్రి గ్రామ పరిధిలో ఉన్న శ్రీవిష్ణుశివాలయంలో శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జీనియా ఆస్పత్రి ఎండీ మన్యం సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

దోమ: అయినాపూర్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఈవో వెంకట్ విద్యార్థులు తయారు చేసిన సైన్స్ నమూనాలను పరిశీలించారు.

క్రైం కార్నర్

ప్రాణం తీసిన ఆలుమగల గొడవ

- మాటామాటా పెరిగి తోసేసిన భర్త
- ఆస్పత్రికి తరలిస్తుండగా భార్య మృతి


మృతురాలు కల్పన (ఫైల్)

పెద్దేముల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఇంతింతై వటుడింతై అన్నట్లు ప్రతి చిన్నదానికి ఆలుమగలు మధ్య జరుగుతున్న గొడవలు ప్రాణాలమీదకు తెస్తున్నాయి. భర్త బలంగా తోసేయడంతో భార్యకు తీవ్ర గాయాలై ఆస్పత్రికి తరలిస్తుండగా మర్గమధ్యలో మృతి చెందింది. ఈ ఘటన తాండూరు నియోజకవర్గంలోని పెద్దేముల్ మండల పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ మండలం హన్మాపూర్ గ్రామానికి చెందిన ప్రవీణ్, కల్పన(26) భార్యాభర్తలు. వీరికి ఎనిమిదేళ్ల క్రితం వివాహమైంది. ముగ్గురు కూతుళ్లున్నారు. కొంతకాలంగా వీరి మధ్య తరుచూ గొడవలు జరుగుతున్నాయి. శుక్రవారం ఆరుబయట కూర్చున్న భార్య కల్పనతో భర్త గొడవకు దిగాడు. బయట ఎందుకు కూర్చున్నావు.. లోపలికి రా అని గద్దించాడు. ఆమె రాకపోవడంతో బలంగా తోసేశాడు. దీంతో ఆమె సిమెంట్ రోడ్డుపై పడిపోవడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. రక్తస్రావం అవుతుండడంతో వెంటనే ఆమెను తాండూరు ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమి చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. విషయం తెలిసిన కల్పన కుటుంబ సభ్యులు, బంధువులు భర్త ప్రవీణే హత్య చేశాడని ఆందోళనకు దిగారు. ప్రవీణ్‌పై హత్య కేసు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కల్పన తండ్రి నాగప్ప ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మేడ్చల్ ప్రతినిధి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఓ యువకుడు మృతిచెందిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మేడ్చల్ పట్టణంలోని సీఎంఆర్ షాపింగ్ మాల్‌లో పనిచేసే మహిపాల్ (25) శుక్రవారం రాత్రి పని ముగించుకుని డబిల్‌పూర్ గ్రామంలోని తన ఇంటికి బైక్‌పై వెళ్తుండగా అత్వేల్లి గ్రామశివార్లలో గుర్తుతెలియని వాహనం ఢీకొంది. దీంతో మహిపాల్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

భార్య కాపురానికి రావడంలేదని ఆత్మహత్య

ధారూరు, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): పుట్టింటికి వెళ్లిన భార్య కాపురానికి తిరిగి రావడంలేదని మనస్తాపంతో భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మండలంలోని చింతకుంట గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది. ఎస్ఐ అనిత తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చింతకుంట గ్రామానికి చెందిన తెలుగు ఆనంద్(28)కు కుమ్మర్‌పల్లి గ్రామానికి చెందిన మనీలాతో నాలుగు సంవత్సరాల కిందట వివాహమైంది. వీరికి ప్రస్తుతం 18 నెలల పాప ఉంది. అయితే భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా మనీలా మూడు నెలలుగా పుట్టింటికి వెళ్లింది. దీంతో ఆనంద్ మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో మనస్తాపానికి గురై శుక్రవారం రాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు నైలాన్ తాడుతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి మాణిక్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రైలుకింద పడి గుర్తుతెలియని వ్యక్తి..

మేడ్చల్ ప్రతినిధి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ డేవిడ్ రాజు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఘట్‌కేసర్-బీబీనగర్ రైల్వేస్టేషన్ల మధ్య ఎన్ఎఫ్‌సీనగర్ సమీపంలో సుమారు 35 సంవత్సరాల వయసు గల గుర్తుతెలియని వ్యక్తి గుర్తుతెలియని రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు రైల్వే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని పరిసరాలను పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

స్వీట్లు తిన్న బ్యాంకు ఉద్యోగులకు వాంతులు

- షాపు యజమానిపై చర్యలకు వినతి

ఘట్‌కేసర్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): బ్యాంకు వార్షికోత్సవం సందర్భంగా ఓ ఖాతాదారుడు బ్యాంకు ఉద్యోగులకు స్వీట్లు పంపిణీ చేయగా ఆ స్వీట్లు తిన్న బ్యాంకు ఉద్యోగులు కొంత సేపటికి వాంతులు చేసుకున్నారు. ఈ ఘటన ఘట్‌కేసర్‌లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. ఘట్‌కేసర్‌లోని ఓ బ్యాంకు వార్షికోత్సవం సందర్భంగా ఖాతాదారుడు సునీల్‌రెడ్డి శుక్రవారం బ్యాంకు సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశాడు. అయితే ఆ స్వీట్లు తిన్న కొద్దిసేపటికి బ్యాంకు ఉద్యోగులందరూ వాంతులు చేసుకున్నారు. అయితే శనివారం పని నిమిత్తం బ్యాంకుకు వచ్చిన సునీల్‌రెడ్డితో బ్యాంకు సిబ్బంది విషయాన్ని తెలిపారు. తాను రూ.2,600 విలువ గల మూడున్నర కిలోల స్వీట్లను పోచారం మున్సిపాలిటీ పరిధిలోని జోడిమెట్ల వద్ద గల శ్రీనివాస్‌రెడ్డి స్వీట్‌హౌజ్ నుంచి కొనుగోలు చేసి తీసుకువచ్చినట్లు వివరించాడు. సదరు స్వీట్‌హౌజ్ యాజమానికి ఫోన్‌చేసి అడగగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పినట్లు సునీల్‌రెడ్డి తెలిపాడు. దీంతో ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు మున్సిపల్ కమిషనర్‌కు, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు వివరించాడు. స్వీట్‌హౌజ్‌లోని స్వీట్లలో నాణ్యత లోపించిందనే అనుమానం కలుగుతున్నందున వెంటనే అధికారులు స్పందించి స్వీట్‌హౌజ్‌లోని స్వీట్లను తనిఖీచేసి చర్యలు చేపట్టాలని సునీల్‌రెడ్డి అధికారులను కోరారు.

అమ్మవారి ఆలయంలో చోరీ

మేడ్చల్ ప్రతినిధి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ పట్టణం తుమ్మ చెరువు కట్టమైసమ్మ ఆలయంలో దుండగులు చోరీకి పాల్పడ్డారు. అమ్మవారి మెడలో ఉన్న తులం బంగారం పుస్తెలతాడు, వెండి మెట్టలు, ముక్కుపుడక, యాంప్లిఫైర్‌తో పాటు ఆలయ వార్షికోత్స వేడుకల కోసం భద్రపరిచిన రూ.10వేల నగదును ఎత్తుకెల్లారు. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. భక్తులు అమ్మవారిని శనివారం ఉదయం దర్శించుకోవడానికి ఆలయానికి రాగా గుడి ద్వారాలకు వేసిన తాళాలు విరిగి ఉన్నాయి. దీంతో ఆలయంలో ప్రవేశించి చూడగా అమ్మవారిని అలంకరించిన ఆభరణాలు చోరీ జరిగినట్లు గమనించి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

మంటలు చెలరేగి వాహనం దగ్ధం


స్కార్పియోలో చేలరేగుతులున్న మంటలు

పరిగి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): మంటలు చేలరేగి స్కార్పియో వాహనం దగ్ధమైంది. ఈ ఘటన పరిగి మండలం లక్నాపూర్‌లో శనివారం జరిగింది. లక్నాపూర్ గ్రామానికి చెందిన కుర్వ రామయ్య తన మొక్కజొన్న పొలానికి డ్రోన్ ద్వారా రసాయన మందుల పిచికారి కోసం మోమిన్‌పేట్ నుంచి అద్దెకు తెచ్చుకున్నాడు. మందులు పిచికారి చేసే డ్రోన్‌ను స్కార్పియో వాహనంలో లక్నాపూర్ గ్రామానికి తీసుకొచ్చారు. డ్రోన్‌కు సంబంధించి మానిటరింగ్ చార్జర్లు స్కార్పియోలో ఉంచి డ్రోన్ ద్వారా పంటకు మందును పిచికారి చేస్తున్నారు. అయితే పొలంపక్కనే నిలిచి ఉన్న స్కార్పియో వాహనంలో ఒక్కసారి మంటలు చెలరేగాయి. మంటలను నీళ్లు చల్లి ఆర్పే ప్రయత్నం చేసినా అప్పటికే పూర్తిగా దగ్ధమైంది.